క్లుప్తంగా

నేడు పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న స్పీకర్

బాన్సువాడ: పట్టణంలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంజిరెడ్డి తెలిపారు. పట్టణంలోని పాత బాన్సువాడలో గొల్ల, కుర్మ, చాకలి కుల సంఘాల కమ్యూనిటీ భవనాలు, డ్వాక్రా మహిళల భవన శంకుస్థాపన, హనుమాన్ మందిరం వద్ద నూతనంగా నిర్మించిన కల్యాణ మండపాన్ని స్పీకర్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

నస్రుల్లాబాద్ ఎస్సైగా తిరుపతి



నస్రుల్లాబాద్(బాన్సువాడ): నస్రుల్లాబాద్ మండల ఎస్సైగా తిరుపతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన సిరిసిల్ల నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ విడిచిపెట్టనని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఆయనకు సిబ్బంది స్వాగతం పలికారు. ఏఎస్సై అబీద్ బేగ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వృత్తి నైపుణ్యం సాధించాలి



దోమకొండ: చేనేత వృత్తిలో కార్మికులు రంగుల అద్దకంలో కొత్త మెలకువలు, నైపుణ్యాలను సాధించాలని జెడ్పీటీసీ సభ్యులు తీగల తిర్మల్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో చేనేత అద్దకంపై శిక్షణ తరగతులు నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకువస్తుందన్నారు. దోమకొండలోని గడికోట ట్రస్టు ఆధ్వర్యంలో చేనేత కార్మికులు శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. జాతీయ చేనేత సంస్థ అదనపు డైరెక్టర్ పుగలెనాథ్, టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్, సర్పంచ్ నల్లపు అంజలి, గడికోట ట్రస్టు సీనియర్ మేనేజర్ బాబ్జీ, చేనేత సంఘం డైరెక్టర్ బీసు రవి, ప్రతినిధులు గణేష్, వెంకటలక్ష్మి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



కామారెడ్డి క్రైం/కామారెడ్డిటౌన్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి పోస్టల్‌శాఖ ద్వారా మంజూరైన రూ.10 లక్షల బీమా చెక్కును పోస్టల్ సూపరింటెండెంట్ అనిల్ గురువారం కామారెడ్డి హెడ్ పోస్టాఫీస్‌లో పంపిణీ చేశారు. భిక్కనూర్ మండలం రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన బొల్లారపు లింగారెడ్డి ఇటీవల ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన పేరిట రూ.339తో పాలసీ ఉండటంతో ఆయన కుమారుడు భాస్కర్‌రెడ్డికి పరిహారం చెక్కు మంజూరైందని పోస్టల్ అధికారులు తెలిపారు. ఐపీపీబీ మేనేజర్ పవన్ కుమార్ రెడ్డి, మేనేజర్ అభిమన్యు, ఎస్‌పీఎం రాజేందర్ రెడ్డి, సర్పంచ్ పోతిరెడ్డి, బీపీఎం రచన తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పెన్షన్.. మా జీతం ఒకటే

– పార్ట్ టైం స్వీపర్ల ఆవేదన



కామారెడ్డి రూరల్: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం వద్ద పార్ట్ టైం స్వీపర్లు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 67వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా స్వీపర్లు మాట్లాడుతూ.. దివ్యాంగుల పెన్షన్, మా జీతమూ ఒకటేనని, కేవలం రూ.4 వేల జీతంతో జీవనం సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి రూ.27 వేల వేతనం చెల్లించాలన్నారు. పార్ట్‌టైం స్వీపర్లు బాలయ్య, సిద్దిరాములు, మునీరొద్దీన్, గంగయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

'పోటీకి అవకాశమివ్వండి'

నస్రుల్లాబాద్(బాన్సువాడ): బాన్సువాడ లేదా కామారెడ్డి నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పిస్తే అర్ధ నగ్నంగా ప్రచారం చేసి, బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తానని టీఎస్ఎస్ఎఫ్ నాయకులు పుట్ట భాస్కర్ అన్నారు. బుధవారం టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ విద్యార్థులకు చేసిన మోసంపై ప్రశ్నించడానికి ఎంత దూరం అయినా వెళ్తానన్నారు. కేసీఆర్‌కు ఓటమి రుచి చూపిస్తానన్నారు.



అదనపు కలెక్టర్‌కు రాఖీ కడుతున్న ఐసీడీఎస్ పీడీ రమ్య



పోచారం భాస్కర్‌రెడ్డికి.. సోదరి



సదాశివనగర్‌లో ..



లింగంపేటలో ..



తాడ్వాయిలో రాఖీలు కొంటున్న మహిళలు



తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క

ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు రాఖీ కడుతున్న సోదరి సావిత్రి



భిక్కనూరులో తమ్ముడికి రాఖీ కడుతున్న సోదరి



బాలసదనం చిన్నారులతో కలెక్టర్ పాటిల్



అక్కాపూర్‌లో కార్మికులకు రాఖీ కట్టిన బీజేపీ నాయకుడు పొన్నాల వెంకట్ రెడ్డి కుమార్తె త్రిలోక్య



ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు రాఖీలు కడుతున్న సోదరీమణులు



స్పీకర్‌కు రాఖీ కడుతున్న అక్క దొడ్డ సత్యవతి

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా రాఖీ పండుగను గురువారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. అక్కా చెల్లెళ్లు అన్నా తమ్ముళ్లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. అనంతరం ఆశీర్వదించారు. సోదరులు సోదరీమణులకు తమకు తోచిన విధంగా కట్నకానుకలు అందజేశారు. పండుగ సందర్భంగా ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. బుధ, గురువారాలలో రాఖీల దుకాణాలు మహిళలతో కిక్కిరిసిపోయాయి. బాన్సువాడలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ఆయన అక్క దొడ్ల సత్యవతి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ రక్త సంబంధికులు రాఖీ పండగ రోజు కలవడం గొప్ప అనుభూతి అని అన్నారు.



పెద్దకొడప్‌గల్‌లో..



మద్నూర్‌లో రాఖీ కడుతున్న చిన్నారి



బాన్సువాడలో



సర్వలో రాఖీలు కడుతున్న బీఆర్ఎస్ నాయకుడు రాములు



అన్నకు రాఖీ కడుతున్న సోదరి అమూల్య



చెట్టుకు రాఖీ కడుతున్న అధ్యాపకుడు వైద్య శేషారావు



పిట్లం: అన్నకు రాఖీ కడుతున్న చెల్లెలు



ఇబ్రహీంపేట్ సర్పంచ్‌కు రాఖీ కడుతున్న అక్క పరిగె పుష్ప



కామారెడ్డిలో సోదరుడికి రాఖీ కడుతున్న టీఎస్‌పీఎస్‌సీ సభ్యురాలు సుమిత్రానంద్



రాఖీ కడుతున్న నస్రుల్లాబాద్ జెడ్పీటీసీ జన్నుబాయి



సోమార్‌పేట్‌లో రాఖీ పురస్కరించుకుని ప్రసంగిస్తున్న ఆర్ఎస్ఎస్ నాయకులు



ఎల్లారెడ్డి రూరల్: పద్మశాలి సంఘంలో హోమం..



అన్నకు రాఖీ

గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపుపై హర్షం

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటానికి బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు దత్తురాం మాట్లాడారు. రక్షాబంధన్ సందర్భంగా ప్రధాని, గ్యాస్ సిలిండర్‌పై రూ.200 తగ్గించడం మంచి విషయమన్నారు. అలాగే ఉజ్వల కనెక్షన్ తీసుకున్న వారికి రూ.400 తగ్గించినట్లు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం 'సబ్కా సాత్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్' అనే నినాదంలో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. కార్యదర్శి రాంచందర్, బొల్లారం సాయన్న, తల్వార్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

ఆధ్యాత్మికం

భక్త మార్కండేయ మందిరంలో సందడి



బాన్సువాడ రూరల్: బోర్లం గ్రామంలోని భక్త మార్కండేయ మందిరంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. గ్రామానికి చెందిన పద్మశాలీ కులస్తులు సామూహికంగా నూతన జంధ్యాధారణ, రాఖీధారణ గావించారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంధ్యాల పౌర్ణమి నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘంనకు చెందిన సభ్యులు తమ ఇళ్ల నుంచి కామారెడ్డి- ఎల్లారెడ్డి ప్రధాన రహదారి మీదుగా శబరి మాత ఆశ్రమం వరకు ర్యాలీగా వెళ్లారు. ఆశ్రమం ఆవరణలోని మార్కండేయ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం జంధ్యాలను మెడలో వేసుకున్నారు.

ఘనంగా మహా కుంభాభిషేకం



దోమకొండ: మండల కేంద్రంలోని మార్కండేయ మందిరంలో నూలు పున్నమి సందర్భంగా గురువారం మార్కండేయ సమేత ఉమామహేశ్వరులకు ఘనంగా కుంభాభిషేకం నిర్వహించారు. స్థానిక మార్కండేయ మందిరం నుంచి కుడిచెరువు వరకు మంగళ వాయిద్యాల మధ్య నీటిని తీసుకువచ్చి శివుడికి అభిషేకం చేశారు. అనంతరం గణపతిపూజ, పుణ్యవచనం, అఖండ దీపారాధన, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. సీడీసీ చైర్మన్ ఐరేని నర్సయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షుడు మ్యాక నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొమ్మెర గంగాధర్ పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్ఠాపన పూజలు



దోమకొండ: మండల కేంద్రం శివారులోని ఆముదాలపల్లి అంజనేయస్వామి ఆలయంలో గురువారం ప్రతిష్ఠాపన ఉత్సవాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం వద్ద ధ్వజస్తంభం, నాగదేవత ప్రతిష్ఠాపనల కోసం విగ్రహాలను తీసుకువచ్చారు. విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. పుణ్యవచనం, అఖండ దీపారాధన, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటి ప్రతినిధులు కొండల్‌రెడ్డి, నాయిని సంతోష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోతురెడ్డిపల్లి హనుమాన్ ఆలయంలో..



పిట్లం(జుక్కల్): పోతురెడ్డిపల్లి హనుమాన్ ఆలయంలో గురువారం నాగర్‌కర్నూల్ ఎస్బీ సీఐ టాటా బాబు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తుల కోసం అన్నదానం నిర్వహించారు.

పంటల పరిశీలన



పంటను పరిశీలిస్తున్న ఏవో పోచయ్య

బిచ్కుంద(జుక్కల్): గోపన్‌పల్లి, బిచ్కుంద శివారులో గురువారం వ్యవసాయ అధికారి పోచయ్య పంటలను పరిశీలించారు. పత్తి, సోయాబీన్‌కు పురుగులు ఆశిస్తున్నాయని, రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎకర పత్తి పంటకు అసిటామిప్రిడ్ 100 గ్రాములు, ప్రోపినాఫోస్ 400 ఎంఎల్ పిచికారీ చేయాలని సూచించారు. సోయాబీన్ పంటకు అసిఫేట్ 250 గ్రాములు, ఇమామక్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు మందును పిచకారీ చేయాలని రైతులకు సూచించారు. సోయా కాత, పూత దశలో ఉందని, చీడపురుగులు ఆశించే అవకాశం ఉంటుందని, రైతులు ప్రతి రోజూ పంటను పరిశీలించాలని అన్నారు. పంటల రక్షణ కోసం సలహాల కోసం రైతులు ఏఈవోను సంప్రదించి సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని కోరారు.

అన్నా బావూ సాఠే అందరికి ఆదర్శం



లింబూర్‌లో అన్నా బావూ సాఠే విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గంగారాం లచ్చన్‌లో..

మద్నూర్(జుక్కల్): అన్నా బావూ సాఠే ప్రతి ఒక్కరికి ఆదర్శమని, ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని మాజీ ఎమ్మెల్యే గంగారాం పేర్కొన్నారు. డోంగ్లీ మండలంలోని లింబూర్‌లో నూతనంగా నిర్మించిన అన్నా బావూ సాఠే విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే గంగారాం, కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు జెండా ఎగురవేసి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే గంగారాం మాట్లాడుతూ.. అన్నా బావూ సాఠే చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. సర్పంచ్ మధుకర్, డీసీసీబీ డైరెక్టర్ రాంపటేల్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు గాయక్‌వాడ్ విలాస్, తదితరులు పాల్గొన్నారు.

లచ్చన్‌లో..

లచ్చన్‌లో గురువారం అన్నాబావూ సాఠే జయంతిని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత యువ నాయకుడు సాయిలు జెండా ఎగురవేశారు. అన్నా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామస్తులు లలేష్, సాయిలు, ఆకాష్, మధు, అజిత్ తదితరులున్నారు.

కొనసాగుతున్న ఏఎన్ఎంల సమ్మె



జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట..



సీఐటీయూ నేతకు రాఖీ కడుతున్న ఏఎన్ఎంలు

కామారెడ్డి టౌన్: తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు చేపట్టిన సమ్మె రాఖీ పండుగ రోజు కూడా కొనసాగింది. మున్సిపల్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ, మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో చేపడుతున్న సమ్మె గురువారంతో 16వ రోజుకు చేరుకుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి క్రమబద్ధీకరించాలని, షోకాజ్ నోటీసులకు భయపడేది లేన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్. దశరథ్ పాల్గొన్నారు.

సాయి మందిరంలో శ్రావణమాస పూజలు



కామారెడ్డి రూరల్: ఉగ్రవాయి శివారులో గల సాయి మందిరంలో గురువారం శ్రావణమాస మూడవ గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. సర్పంచ్ జూకంటి సుమితా జనార్దన్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు బచ్చు విజయ్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.